“మిథ్యా దైవాల పేరున (విగ్రహాల పేరున) గానీ, లేక మీ తాతలు, తండ్రుల పేరున గానీ ప్రమాణం చేయకండి (ఒట్టు పెట్టుకోకండి).”

అబ్దుర్రహ్మాన్ ఇబ్న్ సమురహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “రసూలుల్లాహ్
సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మిథ్యా దైవాల పేరున (విగ్రహాల పేరున)
గానీ, లేక మీ తాతలు, తండ్రుల పేరున గానీ ప్రమాణం చేయకండి (ఒట్టు పెట్టుకోకండి).” [దృఢమైనది] [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “అత్-తవాగీ” పేరిట ప్రమాణం చేయడాన్ని నిషేధించినారు. “తాగియహ్” అనే పదం యొక్క బహువచనం “అత్-తవాగీ”; ఇవి విగ్రహాలు, అల్లాహ్ ను వదిలి (లేదా అల్లాహ్ తో పాటు) బహుదైవారాధకులు వీటిని పూజించేవారు, ఆరాధించేవారు; ఇవి వారి దౌర్జన్యానికి మరియు అవిశ్వాసానికి కారణం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తండ్రుల పేరున ప్రమాణం చేయడాన్ని కూడా నిషేధించినారు. ఇస్లాంకు పూర్వం అరబ్బులు గర్వంతో, గొప్పతో తమ తండ్రులపై ప్రమాణం చేయడం ఆనవాయితీగా ఉండేది.

https://sunnah.global/hadeeth/te/show/8959